

ఆంధ్రజ్యోతి HANUMAKONDA CITY

శుక్రవారం 17 నవంబరు 2023

# హనుమకొండ సిటీ

• హనుమకొండ • కాజీపేట • హసన్‌పర్తి • ఐనవోలు • ధర్మసాగర్ • వేలేరు



## కళోత్సవ్ పోటీలకు డీపీఎస్ విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి

ధర్మసాగర్, నవంబరు 16: రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీలకు ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనటు పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి గురువారం తెలిపారు. ఇటీవల హనుమకొండ లష్కర్‌బజారు ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో 9వ తరగతి విద్యార్థిని స్నగ్ధ సిరిమల్లి, ఫోక్స్ డ్యాన్స్ విభాగంలో పదోతరగతి విద్యార్థిని అర్చిష ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నట్టు తెలిపారు. జిల్లా నుంచి 19 మంది ఎంపిక కాగా, ఇద్దరు డీపీఎస్ విద్యార్థులు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను డ్యాన్స్ టీచర్ శ్రీవిద్య, పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు విద్యార్థులను అభినందించారు.